# నాణ్యమైన వస్తువులు తయారు చేయాలి

## గ్రేటర్ మేయర్ గుండా ప్రకాశ్‌రావు

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** నాణ్యమైన వస్తువులు తయారు చేసి, ప్రజల మెప్పు పొందాలని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండా ప్రకాశ్‌రావు కోరారు. మహా నగరపాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో శుక్రవారం బల్దియా సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పారిశుద్ధ్య జీవనోపాధులపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మేయర్ ప్రకాశ్‌రావు జ్యోతి వెలిగించి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు తలుచుకుంటే ఏ పనైనా విజయవంతంగా పూర్తి చేస్తారన్నారు. వరంగల్ మహా నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కమిషనర్ పమేల సత్పతి మాట్లాడుతూ.. మహిళలు తయారు చేసిన శానిటరీ న్యాపిన్స్ చాలా బాగున్నాయని, ప్యాకింగ్ అద్భుతంగా ఉందన్నారు. ప్రైవేటు కార్పొరేటర్ సంస్థలకు దీటుగా మహిళలు తయారు చేసే ఉత్పత్తులు ఉండాలని కోరారు. నాణ్యమైన వస్తువులు తయారు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అహ్మదాబాద్ నుంచి వచ్చిన ప్రాజెక్టు మేనేజర్ జీఆర్.రావు శానిటేషన్ లైవ్లీహుడ్స్‌ను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ నాగేశ్వర్, ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, ఎస్‌యూఎల్‌ఎం వెంకటరమణ, మణిశంకర్, టీఎంపీ రమేశ్, సీవోలు ప్రవీణ్, సఫియా, శ్రీలత, టీఎల్ఎఫ్ ఆర్పీలు, ఆరోగ్య ఆర్పీలు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభిస్తున్న మేయర్, కమిషనర్



పాల్గొన్న స్వయం సహాయక సంఘాల మహిళలు